మానవతా దృక్పథం
మహత్తర వైద్యం

వికాస్ హాస్పిటల్స్



నేడే గొప్ప ప్రారంభం

నవంబర్ 1, 2023 - ఉ. 10.52 గంటలకు

వికాస్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న అతిథులకు హృదయ పూర్వక స్వాగతం సుస్వాగతం

విశిష్ట అతిథులు



శ్రీమతి విడదల రజిని
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

శ్రీ అంబటి రాంబాబు
జల వనరుల శాఖామాత్యులు ఆంధ్రప్రదేశ్

శ్రీ ఆదిమూలపు సురేష్
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

శ్రీ మేరుగ నాగార్జున
సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ఆంధ్రప్రదేశ్

శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు

శ్రీ గల్లా జయదేవ్
పార్లమెంట్ సభ్యులు, గుంటూరు

శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు
పార్లమెంట్ సభ్యులు, నరసరావుపేట



శ్రీ లేళ్ల అప్పిరెడ్డి
శాసన మండలి సభ్యులు

శ్రీ మద్దాలి గిరిధరరావు
శాసన సభ్యులు, గుంటూరు వెస్ట్

శ్రీ యేసు రత్నం
శాసన మండలి సభ్యులు

శ్రీ కి. మనోహర్ నాయుడు
మేయర్, గుంటూరు

శ్రీ కి. వెంకట రోశయ్య
శాసన సభ్యులు, పొన్నూరు

శ్రీ సాధు రాజేష్ ఉమా మహేశ్వరి
23వ డివిజన్ కార్పొరేటర్, గుంటూరు

శ్రీ కి. బలరామ కృష్ణమూర్తి
శాసన సభ్యులు, చీరాల

శ్రీ బాచిన చెంచు గరటయ్య
మాజీ శాసన సభ్యులు

డా. ఎ. శ్రావణ్ కుమార్ బాబు
MBBS DCH
DM & HO గుంటూరు

గౌరవ అతిథులు

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు
చీఫ్ విప్, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

శ్రీ మహమ్మద్ ముస్తఫా షేక్
శాసన సభ్యులు, గుంటూరు ఈస్ట్

శ్రీమతి హెన్రి క్రిస్టినా
జిల్లాపరిషత్ చైర్ పర్సన్, గుంటూరు

శ్రీమతి సుచరిత
శాసన సభ్యులు, పత్తిపాడు

శ్రీ నంబూరు శంకరరావు
శాసన సభ్యులు, పెదకూరపాడు

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు
శాసన సభ్యులు, వినుకొండ

శ్రీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
శాసన సభ్యులు, నరసరావు పేట

శ్రీ కాసు మహేష్ రెడ్డి
శాసన సభ్యులు, గురజాల

శ్రీ దొక్కా మాణిక్యవరప్రసాద్
శాసన మండలి సభ్యులు

శ్రీ మర్రి రాజశేఖర్
శాసనమండలి సభ్యులు

శ్రీ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి
రాజ్యసభ సభ్యులు

శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి
గుంటూరు పార్లమెంట్ YSRCP ఇంచార్జి

శ్రీ వనమా బాలవజ్ర బాబు
డిప్యూటీ మేయర్ 1, గుంటూరు

శ్రీమతి షేక్ సజీలా
డిప్యూటీ మేయర్ 2, గుంటూరు

శ్రీ బాచిన చైతన్య
అద్దంకి YSRCP ఇంచార్జి

శ్రీ కాకుమాను రాజశేఖర్
లిడ్‌క్యాప్ చైర్మన్

శ్రీ పాలరాజు, IPS
ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సౌత్ కోస్టల్ జోన్, గుంటూరు రేంజ్, గుంటూరు

శ్రీ ఎం. దయాసాగర్, IRS
మేనేజింగ్ డైరెక్టర్, మచిలీపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్

డా. సుధాకర్ కనుమూరి
కార్డియాలజిస్ట్
డైరెక్టర్

డా. సురేంద్ర నాగులపాటి
వాస్కులర్ సర్జన్
డైరెక్టర్

డా. నిహారిక
నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్
డైరెక్టర్

డా. కనక దుర్గ
అనస్థీషియాలజిస్ట్ & క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్
డైరెక్టర్

వికాస్ హాస్పిటల్స్ వైద్య విభాగాలు

- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరి
- కార్డియాలజి
- కార్డియో థొరాసిక్ సర్జరి
- నెఫ్రాలజి
- వాస్క్యులర్ సర్జరి
- అనస్తీషియాలజి & క్రిటికల్ కేర్
- అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజి
- పీడియాట్రిక్స్
- ఆర్థోపెడిక్స్
- న్యూరాలజి
- గ్యాస్ట్రో ఎంట్రాలజి
- యూరాలజి
- సర్జికల్ ఆంకాలజి
- న్యూరో సర్జరి
- రుమటాలజి
- డెంటిస్ట్రీ
- పొడియాట్రిక్ కేర్
- రేడియోలజి
- ఫిజియోథెరపి

వికాస్ హాస్పిటల్స్ విశిష్టతలు

విశిష్ట నైపుణ్యంతో అగ్రశ్రేణి వైద్య బృందం	24/7 ఎమర్జెన్సి & క్రిటికల్ కేర్
ప్రత్యేక వైద్య విభాగాలు	ఎమర్జన్సి వార్డు
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం	ఆపరేషన్ థియేటర్లు (లామినార్ & మాడ్యులర్)
అత్యాధునిక వైద్య పరికరాలు	SICU, MICU, CARDIAC ICU
100 పడకల ఆసుపత్రి	డయాలసిస్ యూనిట్
4 అంతస్తుల విశాలమైన భవనం	సి.టి. స్కాన్
అధునాతన ల్యాబ్ సౌకర్యాలు	24X7 ఫార్మసి

గల్లా రామచంద్రరావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
వికాస్ హాస్పిటల్స్ & శ్రీ భ్రమర గ్రూప్

VIKAAS HOSPITALS
Caring with Compassion

హెల్ప్ లైన్ నెం.: 77319 60108, 77319 62108

వికాస్ హాస్పిటల్స్, కలెక్టర్ ఆఫీస్ రోడ్, నగరంపాలెం, గుంటూరు

info@vikaashospitals.com | www.vikaashospitals.com

/vikaashospitals

COMPASSIONATE CARE
EVERY PATIENT EVERY DAY

GreenfmcAdvertising.com

PROMOTED BY



ఇల్లంటే తల్లిలాంటిదని
మా విశ్వాసం

శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్

గుంటూరు | కృష్ణ | ఎన్.టి.ఆర్ | బాపట్ల | పల్నాడు | ప్రకాశం
www.sribhramara.com | Follow us:

SRI BHRAMARA
Building Future

మిరప.. రెపరెప

రికార్డు స్థాయిలో సాగు

- ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 4.84 లక్షల ఎకరాలు
- 2022–23లో రికార్డు స్థాయిలో 5.70 లక్షల ఎకరాల్లో సాగు
- ఈ ఏడాది కనీసం 6.30 లక్షల ఎకరాలు దాటుతుందని అంచనా
- ఫలించిన సస్యరక్షణ చర్యలు.. నల్ల తామర సహా చీడపీడలు దూరం
- గతేడాది కంటే మిన్నగా దిగుబడులు వస్తాయని అంచనా



ఈ రైతు పేరు కంబాల బ్రహ్మం. పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఈయన గతేడాది 2 ఎకరాల్లో మిరప సాగు చేశారు. ఈ ఏడాది బోరు కింద 4 ఎకరాల్లో మిరపను సాగు చేస్తున్నారు. ప్రభుత్వం, ఉద్యాన శాఖ అధికారుల అండదండలతో సాగు చేస్తున్నామని.. నల్ల తామర సహా చీడపీడలు, తెగుళ్ల ప్రభావం ఎక్కడా కనిపించలేదని బ్రహ్మం చెబుతున్నారు. ఈ ఏడాది దిగుబడితోపాటు గతేడాది కంటే మంచి ఆదాయం వస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు.

సాక్షి, అమరావతి: ఈ ఏడాది మిరప పంటను రైతులు రికార్డు స్థాయిలో సాగు చేస్తున్నారు. మంచి ధర పలుకుతుండటంతో ప్రతికూల వాతావరణంలోనూ భారీ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. నల్ల తామర సహా చీడపీడలు, తెగుళ్ల ప్రభావం పెద్దగా లేకపోవడం.. గత ఏడాది కంటే మిన్నగా దిగుబడులొచ్చే అవకాశం ఉండటంతో రైతుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. రాష్ట్రంలో మిరప సాధారణ విస్తీర్ణం 4.87 లక్షల ఎకరాలు కాగా.. గతేడాది రికార్డు స్థాయిలో 5.70 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది ఇప్పటికే 6 లక్షల ఎకరాల్లో మిరప నాట్లు వేయగా.. నవంబర్ మొదటి వారం వరకు పంట వేసే అవకాశం ఉన్నందున అదనంగా కనీసం మరో 20–30 వేల ఎకరాల్లో సాగయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు ఒకింత కలవరపెట్టినప్పటికీ సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలు రైతులకు ఊరటనిచ్చాయి. గతేడాది కురిసిన వర్షాలతో భూగర్భ జలాలకు లోటు లేకపోవడంతో బోర్ల కింద రికార్డు స్థాయిలో పంటలు వేశారు.

సమృద్ధిగా ఎరువులు.. ఫలిస్తున్న సస్యరక్షణ చర్యలు

సీజన్ ఆరంభం నుంచి ప్రభుత్వం అండగా నిలవడంతో ఏ దశలోనూ విత్తనం, ఎరువుల కోసం రైతులు ఇబ్బందిపడలేదు. ఆర్బీకేల్లో సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచడంతో గ్రామంలోనే పొందగలుగుతున్నారు. మరోవైపు నల్ల తామరను ఎదుర్కొనేందుకు ఆర్బీకే స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించడంతో రైతులు జాగ్రత్త పడ్డారు. ప్రస్తుతం పంట 85 శాతం ఏపుగా పెరిగే దశలో ఉండగా.. 15 శాతం పూత దశకు చేరుకుంది. ప్రభుత్వ చర్యల ఫలితంగా నల్లతామరతో సహా ఇతర చీడపీడలు, తెగుళ్ల జాడ కనిపించలేదు.



దిగుబడి.. ధరలపై ఆశలు

గతేడాది ఎకరాకు 18 నుంచి 23 క్వింటాళ్ల దిగుబడి రాగా.. ఈసారి 20–25 క్వింటాళ్లకు తగ్గదని అధికారులు చెబుతున్నారు. గతేడాది 11.50 లక్షల టన్నుల దిగుబడులు రాగా.. ఈ ఏడాది 12 లక్షల టన్నులకు పైగా వస్తుందని అంచనా వేస్తున్నారు. 2022–23లో గరిష్టంగా క్వింటాల్ ధర రూ.27 వేలు పలకగా.. ప్రస్తుతం కనిష్టం రూ.20వేలు, గరిష్టంగా రూ.29 వేలు, మోడల్ రకం రూ.24 వేల వరకు పలుకుతోంది. తొలుత మార్కెట్‌కు వచ్చే మధ్యప్రదేశ్ మిరపపై వర్షాభావ పరిస్థితులు ప్రభావం చూపడంతో మిరప ధర మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. పంట కోతకొచ్చే సమయానికి రూ.30 వేల నుంచి రూ.32 వేలకు పైగా చేరవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మిరపకు ఢోకా లేదు



మిరప గతేడాది కంటే మిన్నగా సాగవుతోంది. ఇప్పటికే 6 లక్షల ఎకరాలు దాటింది. సీజన్ ముగిసే నాటికి కనీసం 6.30 లక్షల ఎకరాలు దాటే అవకాశాలు ఉన్నాయి. ఆర్బీకే స్థాయిలో చేపట్టిన సస్యరక్షణ చర్యల వల్ల నల్లతామర, చీడపీడల ప్రభావం కనిపించలేదు. ప్రస్తుతం రికార్డు స్థాయిలో పెరుగుతున్న ధరలు వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశాలున్నాయి.

– ఎం.వెంకటేశ్వర్లు, అడిషనల్ డైరెక్టర్, ఉద్యాన శాఖ

ఏపీలో ప్రకృతి వ్యవసాయం భేష్

ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ ● తెనాలిలో విదేశీ సంస్థల ప్రతినిధుల పర్యటన



దేశవాళీ వరిపైరును పరిశీలిస్తున్న విదేశీ బృందాల ప్రతినిధులు



చేను గట్టుపై పంటల పరిశీలన

తెనాలి: ప్రకృతి, సేంద్రియ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కొన్ని అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలోకి అడుగుపెట్టనున్నాయి. ఆయా సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పంట పొలాలను సందర్శిస్తున్నారు. రైతులతో నేరుగా మాట్లాడి అనుభవాలు తెలుసుకుంటున్నారు. ఈక్రమంలో అమెరికాకు చెందిన కంపెనీల ప్రతినిధులు మంగళవారం తెనాలిలో పర్యటించారు. ప్రకృతి వ్యవసాయం ఒక విప్లవంలా ఉందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అమెరికాకు చెందిన ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ టీమ్ లీడర్ లారెన్స్, రెబెకా, హనా బృందం, సోషియో లాడర్ గ్రూప్ సీఈవో శ్రవణాచార్య, రిషిక, జీఐజడ్ జర్మనీకు చెందిన ఇంటర్నేషనల్ ఏజెన్సీ ప్రతినిధి సెవిరాన్ స్కాన్ బెర్గర్ మంగళవారం తెనాలి రూరల్ మండలం ఎరుకలపూడి చేరుకున్నారు. రైతుసాధికార సంస్థ (ఆర్ఎస్ఎస్) ప్రకృతి వ్యవసాయ విభాగం మార్కెటింగ్ హెడ్ ప్రభాకర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజరు రాజకుమారితో కలిసి గ్రామంలో 2014 నుంచి ప్రకృతి సేద్యంలో ఉన్న ముళ్లపూడి రంగయ్య పంటపొలాన్ని సందర్శించారు. అక్కడ సాగులో ఉన్న దేశవాళీ వరి 'మైసూర్ మల్లిక' పంట పొలాన్ని పరిశీలించారు. రసాయన ఎరువులు వాడిన పైరుతో పోల్చితే, మైసూర్ మల్లిక పైరు దుబ్బు నాణ్యంగా, ఆరోగ్యంగా ఉండటాన్ని గమనించారు. పొలం గట్టుపై వివిధ రకాల కూరగాయలు, పూలమొక్కల పెంపకాన్ని ప్రత్యక్షంగా చూశారు. ప్రకృతి పంట సాగు విధానాలను డెమో ద్వారా రాజకుమారి విదేశీ బృందాలకు వివరించారు. జీవామృతంతో విత్తన శుద్ధి, వేసవిలో పంటచేలో 30 రకాల విత్తనాలతో చేనుకు ఎరువు అందించే విధానం, జీవామృతం తయారీ ప్రత్యక్షంగా చూశారు. అక్కడే మహిళా రైతులతో వారు అనుసరిస్తున్న సాగు విధానాలపై ముచ్చటించారు.

అక్కడి నుంచి తూములూరులో ఏటీఎం మోడల్‌లో కూరగాయలు సాగుచేస్తున్న రైతు పృథ్వీరాజ్ పంటపొలాన్ని పరిశీలించారు. ఒక పద్ధతిలో విత్తనాలను నాటడం ద్వారా నిత్యం పంటలతో డబ్బు సంపాదన, ఆరోగ్యకరమైన ఆహారం పొందటానికి ఈ మోడల్ ఉపయోగపడుతుందని రైతు వెల్లడించారు. అనంతరం కొల్లిపరలోని శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల సంఘం కలెక్షన్ సెంటర్, కోల్డ్ రూమ్, సూపర్ మార్కెట్, సేంద్రియ ఉత్పత్తులను పరిశీలించారు. చైర్మన్ నెర్ల కుటుంబరెడ్డి, డైరెక్టర్ వుయ్యూరు సాంబిరెడ్డి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆర్ఎస్ఎస్ ప్రకృతి విభాగం మార్కెటింగ్ హెడ్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశవాళీ వరి, కోకోవా, వేరుశెనగ, పసుపు, జీడిపప్పు ఆయిల్‌పామ్ వంటి పంటల ఉత్పత్తులకు అంతర్జాతీయంగా మార్కెటింగ్ కల్పించేందుకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఆసక్తిగా ఉన్నట్టు చెప్పారు.

దీనికి సంబంధించి త్వరలో ఒప్పందాలు చేసుకోనున్నారని తెలిపారు. సేంద్రియ/ప్రకృతి విధానంలో సాగుచేసే రైతులు, రైతు సంఘాలకు పెట్టుబడులు పెట్టేందుకు కూడా వారు సహకరిస్తారని వివరించారు. ప్రతి ప్యాకింగ్‌పై ఎక్కడ పండింది? ఏ రైతు పండించాడు? ఏ విధానంలో చేశామనేది పూర్తిగా నమోదై ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విజయలక్ష్మి, విజయకుమారి, కుమార్, సత్యనారాయణ, ఉమాదేవి, సుమ, ఝాన్సీ, రేణుక, పరిశుద్ధకుమారి పాల్గొన్నారు.

గొప్ప సామాజిక మార్పు...



ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయం గొప్ప సామాజిక మార్పుగా కనిపిస్తోంది. రసాయనాలతో పనిలేని ఇక్కడి విధానాలు అద్భుతంగా ఉన్నాయి. నేలతల్లికి రసాయనాల కాలుష్యం ఉండదు. రసాయనాల అవశేషాలు లేని ఆహారంతో మనుషుల ఆరోగ్యం బాగుంటుంది. తప్పకుండా ప్రకృతి ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం.

– లారెన్స్/హనా, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్, అమెరికా

విప్లవాత్మక విధానం...



జీరో బడ్జెట్ నాచురల్ ఫార్మింగ్ తెలుసుకుని, ఇక్కడి పంటలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్ లింకేజ్ కల్పిస్తే ఎలా ఉంటుందనే పరిశీలనకు వచ్చాం. రసాయనాలు లేకుండా రైతులు మంచి దిగుబడులు పొందుతున్నారు. ప్రకృతి విధానంతో మూలాలకు వెళుతున్నామన్న భావన కలుగుతోంది. నిజంగా ఇది విప్లవాత్మకం.

– శ్రవణాచార్య/రిషిక, సోషియో లాడర్ గ్రూప్, అమెరికా

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు శిక్షణ

- నెదర్లాండ్స్ సదస్సులో 'ఈఎండీపీ'పై వివరించనున్న సురేష్‌కుమార్
- భారత్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక అధికారి



అంతర్జాతీయ ప్రతినిధుల సదస్సులో మాట్లాడుతున్న సురేష్‌కుమార్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎంపికచేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈఎండీపీ) విజయవంతమైందని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ స్పష్టం చేశారు. నెదర్లాండ్స్‌లోని ఉట్రెచ్‌లో నేటినుంచి మూడురోజుల పాటు గ్లోబల్ సోషల్ అండ్ ఫైనాన్షియల్ స్కిల్స్ కాన్ఫరెన్స్–2023 నిర్వహించనున్నారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 75 దేశాల నుంచి 350 మంది పాల్గొంటున్నారు. సదస్సుకు ముఖ్య వక్తగా భారతదేశం నుంచి హాజరయ్యే ఏకైక అధికారి సురేష్ కుమార్ కావడం విశేషం. సదస్సులో ఆయన ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంపై ప్రసంగించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో ఆలోచనా సామర్థ్యాలు, ఆధునిక నైపుణాలను పెంచడం, బేసిక్ ఫైనాన్షియల్ లిటరసీ పెంచాలనే లక్ష్యంతో 2021లో 30 ప్రభుత్వ పాఠశాలల్లోని వెయ్యి మంది తొమ్మిదో తరగతి విద్యార్థులతో ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ఈ విద్యా సంవత్సరం 5,420 పాఠశాలల్లోని 3.50 లక్షల మంది విద్యార్థులకు విస్తరించారు. గత మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు ఈఎండీపీ కింద శిక్షణ పొందారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం, గ్లోబల్ విద్యార్థులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈఎండీపీ ఉందని మంగళవారం జరిగిన ప్రత్యేక ప్రతినిధుల సమావేశంలో సురేష్‌కుమార్ వివరించారు.

జిల్లా వార్తలు

ఏపీ ప్రభుత్వ బడుల్లో పథకాలు భేష్

హరియాణా అధికారుల బృందం



పెనమలూరు: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న పథకాలు సంతృప్తికంగా ఉన్నాయని హరియాణా రాష్ట్ర అధికారుల బృందం ప్రసంశించింది. పెనమలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం 48 మందితో కూడిన హరియాణా రాష్ట్ర సివిల్ సర్వీస్ అధికారుల బృందం సందర్శించింది. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పాఠశాల హెచ్‌ఎం వై.దుర్గాభవాని వివరించారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, ఇంగ్లిష్ బోధన, నాడు–నేడు పథకంతో పాఠశాలల అభివృద్ధి, ట్యాబ్‌లు, ఇతర సంక్షేమ పథకాల గురించి అధికారుల బృందం అడిగి తెలుసుకుంది. విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను పరిశీలించిన హరియాణా అధికారులు వారితో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను హరియాణా అధికారులు ప్రశంసించారు. రాష్ట్ర అధికారులు రవీంద్ర(హెచ్ఆర్‌డీ), విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం అధికారి రమేష్, డీఈఓ తాహెరా సుల్తానా పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం సందర్శన

భారత్‌దర్శన్‌లో భాగంగా గంగూరు రైతు భరోసా కేంద్రాన్ని హరియాణా అధికారులు సందర్శించారు. రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ జేడీ శ్రీధర్, ఏడీఏ రమణమూర్తి, ఏడీఏ సునీల్, డీడీఈఏ జ్యోతిర్మణి, ఏఓ కనకమేడల శైలజ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. 2 లక్షల విరాళాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి తిరుపతికి చెందిన భక్తులు మంగళవారం రూ.2 లక్షల విరాళం సమర్పించారు. తిరుపతి తిలక్ రోడ్డుకు చెందిన లక్కకుల పరంధామయ్య పేరిట రూ.1,00,016, లక్కకుల కిశోర్ రూ.1,00,016 విరాళాలను ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం కుటుంబ సమేతంగా దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. దాతలకు వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

భారత్, ఆస్ట్రేలియాల మధ్య విద్యావకాశాలు పుష్కలం

ఆస్ట్రేలియన్ కౌన్సిల్ జనరల్ సారా కిర్లూ



ఆస్ట్రేలియన్ కౌన్సిల్ జనరల్ సారా కిర్లూను సన్మానించి జ్ఞాపిక అందిస్తున్న వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ: భారత్, ఆస్ట్రేలియా దేశాల మధ్య చాలా అంశాలలో సారూప్యత ఉందని ఆస్ట్రేలియన్ కౌన్సిల్ జనరల్ సారా కిర్లూ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సారా కిర్లూ ప్రసంగిస్తూ భారత్– ఆస్ట్రేలియా దేశాల మధ్య సుహృద్భావ వాతావరణం ఉంటుందని చెప్పారు. భారతదేశం లాగానే ఆస్ట్రేలియా కూడా భిన్న సంస్కృతులు గలిగిన దేశమని వివరించారు. ఆస్ట్రేలియా కూడా వలస దేశమేనని, ఇండో– పసిఫిక్ దేశాలను భారత్, ఆస్ట్రేలియాలు కలుపుతున్నాయని పేర్కొన్నారు. భారత్, ఆస్ట్రేలియల మధ్య విద్య, పర్యాటకరంగానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఇండియా నుంచి ఆస్ట్రేలియాకు పెద్ద ఎత్తున ఎగుమతులు జరుగుతున్నట్లు చెప్పారు. ఆస్ట్రేలియాలో స్థిరపడుతున్న భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రపంచంలో మొదటి వంద విశ్వవిద్యాలయాల్లో ఆస్ట్రేలియా నుంచి ఏడు ఉన్నాయని, దాదాపుగా ఒక లక్ష మంది భారతీయులు ఆస్ట్రేలియాకు చదువు కోసం వస్తున్నారని ఆమె వెల్లడించారు. ఆస్ట్రేలియాలో చదువు కోసం వచ్చే వారికి తమ దేశం చాలా ఫెలోషిప్‌లు, స్కాలర్ షిప్‌లు ఇస్తోందని తెలిపారు. నాగార్జున యూనివర్సిటీలో సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్‌లో జరుగుతున్న పరిశోధనలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వీసీ ఆచార్య పి.రాజశేఖర్ ప్రసంగిస్తూ ఆస్ట్రేలియన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో విద్య, పరిశోధన అంశాలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. రెండు దేశాల మధ్య అనేక అంశాలు ఒకే విధంగా ఉంటాయని వాటిని క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఏఎన్‌యూలో సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ 2020లో ప్రారంభించామని అప్పటి ఆస్ట్రేలియన్ కౌన్సిల్ నుంచి వచ్చిన ప్రతినిధి ఈ సెంటర్ కు అనేక ప్రోత్సాహకాలు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆస్ట్రేలియన్ వైస్ కౌన్సిల్ శామ్యూల్ మేయర్స్, వర్సిటీ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఓఎస్‌డీ ఆచార్య సునీత, సీడీసీ డీన్ ఆచార్య కె.మధుబాబు, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపరాణి, ఆచార్య గంగాధరరావు, ఆచార్య పి.జాన్సన్, ఆచార్య సిద్దయ్య, ఆచార్య ప్రమీల రాణి, నూటా అధ్యక్షుడు డాక్టర్ బి.నాగరాజు, పీజీ, యూజీ పరీక్షల కో ఆర్డినేటర్లు ఆచార్య ఉదయ్ కుమార్, ఆచార్య సంధ్యకోలే ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి.చెన్నారెడ్డి పాల్గొన్నారు.

విద్యతోపాటు సామాజిక బాధ్యత ఎంతో ముఖ్యం

వీసీ ఆచార్య రాజశేఖర్



ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవికుమార్‌ను సన్మానిస్తున్న వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ: విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక బాధ్యత ఎంతో ముఖ్యమని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, వలంటీర్లకు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పురస్కారాల ప్రదానం చేశారు. వీసీ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన ప్రోగ్రాం ఆఫీసర్లకు పురస్కారాలు ప్రదానం చేయడం ఇతర అధికారులకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ పి.అశోక్ రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ దోహదం చేస్తుందన్నారు. అనంతరం గుంటూరు జిల్లా నుంచి డాక్టర్ సుధీర్ కుమార్(టి.జె.పి.ఎస్.కళాశాల), డాక్టర్.నరేష్ బాబు (నిర్మల ఫార్మసీ కళాశాల), ప్రొఫెసర్ కె. వి.నిరూపమ(యూనివర్సిటీ ఆర్కిటెక్చర్ కళాశాల), డాక్టర్ సిహెచ్.రవికుమార్(డాక్టర్ వైఎస్సార్ ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల), డాక్టర్ బి.సుధాకర్ రెడ్డి(ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు), బాపట్ల జిల్లా నుంచి జి.కల్యాణి (బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల), పల్నాడు జిల్లా నుంచి డాక్టర్ ఎస్‌కే మహమ్మద్ బాషా(ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, నాగార్జున సాగర్), ప్రకాశం జిల్లా నుంచి డాక్టర్ ఎం.హర్ష ప్రియతమ్ దేవ్ కుమార్(యూనివర్సిటీ పీజీ క్యాంపస్, ఒంగోలు), ఉత్తమ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కేటగిరీలో టీజేపీఎస్ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు, బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు, డాక్టర్ వైఎస్సార్ ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు నుండి ఒక్క విద్యార్థికి యూనివర్సిటీ స్థాయి అవార్డులు ప్రదానం చేశారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మకు మరో రూ. 3.36 కోట్ల ఆదాయం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై నిర్వహించిన దసరా ఉత్సవాల్లో అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు రెండో రోజైన మంగళవారం కొనసాగింది. రెండో రోజు లెక్కింపులో రూ.3,36,60,500 నగదుతో పాటు 362 గ్రాముల బంగారం, 8.950 కిలోల వెండి లభించాయని ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు తెలిపారు. కానుకల లెక్కింపును ఈవోరామారావు, పాలక మండలి సభ్యుడు చింకా శ్రీనివాసులు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి, ఇతర దేవస్థాన అధికారులు పర్యవేక్షించారు. రెండు రోజుల లెక్కింపులో మొత్తం రూ.5,95,25,240 నగదు, 729 గ్రాముల బంగారం, 17.695 కిలోల వెండి లభించాయని ఆలయ ఈఓ వివరించారు. కానుకల లెక్కింపు మరో రెండు రోజులు కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

నేడు వికాస్ హాస్పిటల్ ప్రారంభోత్సవం



గుంటూరు మెడికల్: పేద రోగులకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించేందుకు గుంటూరు మార్కెట్ సెంటర్‌లోని కలెక్టరేట్ రోడ్డులో బుధవారం ఉదయం 10.52 గంటలకు వికాస్ హాస్పిటల్ ప్రారంభిస్తున్నట్లు హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు మంగళవారం తెలిపారు. ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ మంత్రి ఆదిమూలపు సురేష్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ గల్లా జయదేవ్, రాజ్యసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, నగర మేయర్, డెప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొంటారన్నారు. హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య విభాగాలు, ప్రతిభ గల వైద్యుల బృందంతో విశిష్ట సేవలు అందించేందుకు హాస్పటల్‌ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అన్నిరకాల వైద్య సేవలు తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉంటాయని చెప్పారు.

నేటి నుంచి ఆల్ ఇండియా జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీ

- సీఎం వైఎస్ జగన్ పేరిట జాతీయ స్థాయిలో పోటీలు
- వివిధ రాష్ట్రాల నుంచి 2,200 మంది క్రీడాకారుల రాక
- 4 తేదీ వరకు క్వాలిఫైయింగ్, 5 నుంచి ఫైనల్ మ్యాచ్‌లు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఏపీ సీఎం జగన్ ఆల్ ఇండియా జూనియర్ (అండర్–15, 17) బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నీ నిర్వహణకు విజయవాడ వేదికైంది. బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు బందరురోడ్డులోని దండమూడి ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ సభ జరగనుంది. ఈ నెల ఎనిమిదో తేదీ వరకు ఈ టోర్నీ కొనసాగుతుంది. క్రీడా రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహానికి గుర్తుగా ఆయన పేరిట జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ద్వారకానాథ్ తెలిపారు. విజయవాడ నగరంలోని దండమూడి ఇండోర్ స్టేడియం, పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, సాయి సందీప్ అకాడమీ ఆవరణలో ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశారు. బుధవారం నుంచి నాలుగో తేదీ వరకు క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు, ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఫైనల్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఆఖరి రోజున విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఈ టోర్నీలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన 2,200 మంది క్రీడాకారులు హాజరవుతున్నారని ద్వారాకానాథ్ తెలిపారు.

వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

- డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ
- నగరంలో జాతీయ సమైక్యతా ర్యాలీ
- గుంటూరు రైల్వే స్టేషన్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్, విజిలెన్స్ అవగాహన కార్యక్రమాలు



రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో రైల్వే డీఆర్‌ఎం రామకృష్ణ

లక్ష్మీపురం: సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివని గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ పేర్కొన్నారు.

గుంటూరు రైల్వే స్టేషన్‌లో రన్ ఫర్ యూనిటీ అనే నినాదంతో మంగళవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్, విజిలెన్స్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. తొలుత నగరంలో పలు ప్రధాన కూడళ్ల మీదుగా డివిజన్ అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ మాట్లాడుతూ దేశం కోసం అనేక మంది ప్రాణ త్యాగం చేశారని కనీసం దేశం కోసం తమ వంతుగా ప్రజాసేవలో ముందుకు రావాల్సిందిగా పిలుపు నిచ్చారు. పటేల్ ఉపప్రధాని, హోం మినిస్టర్‌గా బాధ్యతలు చేపట్టగానే గుండె ధైర్యంతో పట్టుదలతో సమయస్ఫూర్తితో 554 సంస్థానాలను భారత్‌లో విలీనం చేశారని గుర్తు చేశారు. అనంతరం రైల్వే స్టేషన్‌లో విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి రైల్వే అధికారుల పాలసీలు, విధానాలను అమలు చేస్తున్నప్పుడు రోజు వారీ పనిలో చేయాల్సిన పనులు, చేయకూడని వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ డెప్యూటీ జనరల్ మేనేజర్, అరవింద్ మల్ఖేడే, ఏడీఆర్‌ఎం శ్రీనివాస్, సైమన్, సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

సాక్షి పల్నాడు

బుధవారం । 1 । నవంబర్ । 2023



కార్తికేయుని సేవలో సెంట్రల్ డీజీ

మోపిదేవి: వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని సెంట్రల్ డీజీ ఆజాద్ చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద మంగళవారం 4,808 క్యూసెక్కులు విడుదల చేశారు.

నేడు వేటపాలెంలో జగనన్నకు చెబుదాం



బాపట్ల: వేటపాలెంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాషా మంగళవారం తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్నం కార్యక్రమం జరుగుతుందన్నారు.

న్యూస్‌రీల్

దేశ సమైక్యతకు పటేల్ కృషి

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



గుంటూరు ఎడ్యుకేషన్: దేశ సమైక్యత, సమగ్రతకు కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిప్రదాత అని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా పేర్కొన్నారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంత్యుత్సవం సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి హెనీ క్రిస్టినా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సంస్థానాల విలీనం ద్వారా దేశంలో ఐక్యతను పరిరక్షించిన వ్యక్తి పటేల్ అని కొనియాడారు. భారత జాతీయ ఉద్యమానికి ఆకర్షితుడైన పటేల్ బ్రిటీషవారికి వ్యతిరేకంగా మహాత్ముని నేతృత్వంలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాలు పంచుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, ఏవోలు, ఉద్యోగులు పాల్గొని ఏక్‌తా దివస్ ప్రతిజ్ఞ చేశారు.

రేపటి నుంచి బాలల క్రికెట్ జట్ల ఎంపికలు

నరసరావుపేట డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహణ


నరసరావుపేట: ఉమ్మడి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల రెండో తేదీ నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలబాలికల క్రికెట్ జిల్లా జట్ల ఎంపికలు సత్తెనపల్లి రోడ్డులోని డీఎస్‌ఏ స్టేడియంలో జరుగుతాయని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు మంగళవారం వెల్లడించారు. ఆసక్తి కలిగిన బాలలు తప్పనిసరిగా తమ పాఠశాలల్లో రిజిస్టర్ చేయించుకుని ఉదయం 9 గంటల తర్వాత డీఎస్‌ఏ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. 2007 జనవరి ఒకటో తేదీ లేదా తర్వాత జన్మించిన వారై ఉండాలని సూచించారు. సీబీఎస్‌ఈ సిలబస్ లేదా కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న వారు తమ పాఠశాల నుంచి ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో మాత్రమే పాల్గొంటామని, ఎస్‌జీఎఫ్ వారు జారీ చేసిన డిక్లరేషన్ ఫామ్‌ను పూర్తిచేసి తీసుకుని రావాలని కోటేశ్వరరావు సూచించారు.

యార్డుకు 38,156 బస్తాల మిర్చి రాక



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 38,156 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 35,429 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,300 వరకు పలికింది. నాన్‌ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.26,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.11,500 నుంచి రూ.23,500 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.12,000 నుంచి రూ.25,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 12,497 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 525 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 26,754 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 844.20 అడుగుల వద్ద ఉంది.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌లో మంగళవారం క్వింటాలు నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ 3,200, గరిష్ఠ ధర రూ 4,600, మోడల్ ధర రూ 4,000 వరకు పలికింది.

సగర్వంగా మోగిద్దాం సామాజిక జయభేరి

3న మాచర్ల నియోజకవర్గంలో బస్సు యాత్ర

- సమైక్యంగా జయప్రదం చేద్దాం
- జనం కోసమే జగన్ అని నినదిద్దాం
- రెంటచింతల నుంచి యాత్ర ప్రారంభం
- మాచర్లలో పాదయాత్ర, బహిరంగ సభ
- వైఎస్సార్ సీపీ యువజన విభాగం మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జి పీవీఆర్

మాచర్ల: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం కల్పిస్తూ నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఈనెల 3న మాచర్ల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి(పీవీఆర్) చెప్పారు. మంగళవారం రాత్రి పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీవీఆర్ మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం రెంటచింతల నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. యాత్రకు భారీ బైకు ర్యాలీతో స్వాగతం పలుకుదామని వెల్లడించారు. యాత్రలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. అనంతరం మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్డులో మహాలక్ష్మి కోల్డ్ స్టోరేజి నుంచి పార్కు సెంటర్ వరకు సాయంత్రం 6 గంటలకు పాదయాత్ర జరుగుతుందని వెల్లడించారు. అనంతరం బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి

అన్నివర్గాలకూ న్యాయం

రాష్ట్రంలో 50శాతంపైగా ఉన్న మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మంత్రి, నామినేటెడ్ పదవులు కట్టబెట్టిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పీవీఆర్ కొనియాడారు. అన్ని పార్టీలూ ఓట్ల కోసం ప్రజలను మోసగించగా, అందుకు భిన్నంగా సీఎం జగన్ అన్ని వర్గాలకూ సామాజిక న్యాయం కల్పించారన్నారు. ఉత్తమ సీఎంగా ప్రజల అభిమానం పొందారని పేర్కొన్నారు. కొందరు దుష్ప్రచారం చేసినా, పట్టించుకోకుండా నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తూ ప్రజా నాయకుడిగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం జగన్ ముందుకెళ్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోరుకునే జగన్‌ని మళ్లీ సీఎం చేసేందుకు కృషి చేయాలని పీవీఆర్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బస్సు యాత్ర, పాదయాత్రను జయప్రదం చేసేందుకు ప్రజలు తరలిరావాలన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర నేత మార్తాల ఉమామహేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసశర్మ, కౌన్సిలర్లు పోలా శ్రీను, ఎస్సీ విభాగం జిల్లా నాయకుడు బొంగురు, నట్టువ రాధా, లింగారెడ్డి పాల్గొన్నారు.

'సాక్షి స్పెల్‌బీ' సక్సెస్



నంబూరులోని వీవా ఇంగ్లిష్ మీడియం స్కూల్లో స్పెల్‌బీ రాస్తున్న విద్యార్థులు



కెనడీ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో సాక్షి స్పెల్‌బీ రాస్తున్న విద్యార్థులు

- గుంటూరు నగరంలోని వివిధ పాఠశాలల్లో హాజరైన విద్యార్థులు
- పదాలకు అర్థాలను తెలుసుకోవడంలో విద్యార్థుల ఆసక్తి
- ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలు పెంచేందుకు దోహదం
- సంతృప్తి వ్యక్తం చేసిన యాజమాన్యాలు, విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థుల్లో ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను పెంచే ఉద్దేశంతో సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్పెల్‌బీ పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కఠినమైన పదాలకు స్పెల్లింగులు రాసేందుకు పోటీపడ్డారు. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను నాలుగు కేటగిరీలుగా విభజించి వేర్వేరుగా నిర్వహించిన స్పెల్‌బీ పరీక్ష విద్యార్థుల్లో ఇంగ్లిష్ పదాల ఉచ్చారణతో పాటు భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను వెలికితీసేందుకు దోహదం చేసేలా ఉందని వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి. విద్యార్థుల్లో ఆలోచనాతత్వాన్ని ప్రేరేపించి, మేధస్సుకు పదును పెట్టేలా నిపుణులతో రూపొందించిన ప్రశ్నపత్రంతో స్పెల్‌బీ పరీక్ష ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది. పాఠశాలస్థాయిలో నిర్వహించిన స్పెల్‌బీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జిల్లా, రీజినల్ స్థాయికి ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి.

స్పెల్‌బీ నిర్వహించిన పాఠశాలలు

గుంటూరులోని కెనడీ, డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్, విజ్ఞాన్ స్కూల్, నంబూరులోని వీవా స్కూల్‌లో జరిగిన స్పెల్ బీ పరీక్షకు 188 మంది విద్యార్థులు హాజరయ్యారు.

'సాక్షి' కృషి ప్రశంసనీయం



విద్యార్థుల్లో ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంచేలా 'సాక్షి' ఏటా స్పెల్‌బీ నిర్వహిస్తుండటం అభినందనీయం. కఠినమైన పదాలకు అర్థాలు రాయడంలోనూ, ఇంగ్లిష్‌లో తెలియని పదాలకు అర్థాలను కనుగొనడంలోనూ స్పెల్‌బీ దోహదం చేస్తుంది. ఆధునిక కాలంలో ఇంగ్లిష్ లాంగ్వేజ్‌కు గల ప్రాధాన్యాన్ని తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది.

– మొహమ్మద్ ఇంతియాజ్, ప్రిన్సిపాల్ కేకేఆర్ గౌతమ్ స్కూల్

విద్యార్థుల మేధస్సుకు పదును



సాక్షి నిర్వహిస్తున్న స్పెల్‌బీ పరీక్ష విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేలా ఉంది. ప్రశ్నపత్రంలో ఇచ్చిన పదాలు కఠినంగా ఉండటంతో పదాలకు సకాలంలో స్పెల్లింగులు రాయడంలో విద్యార్థుల ఆలోచనా శక్తి బయటపడుతుంది. కాలానుగుణంగా విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానాన్ని నింపేందుకు ఇటువంటి పరీక్షల నిర్వహణ అవసరం.

– డాక్టర్ కె.శ్రీవిద్య, డైరెక్టర్, కెనడీ ఇంగ్లిష్ మీడియం స్కూల్

స్పెల్‌బీపై ఆసక్తితో..



సాక్షి స్పెల్‌బీని ఎంతో ఆసక్తితో రాస్తున్నాను. కఠినమైన ఇంగ్లిష్ పదాలకు స్పెల్లింగులు రాయడం బాగుంది. స్పెల్‌బీపై ఇంట్రెస్ట్ పెరిగింది. ఇంగ్లిష్ గ్రామర్ ప్రాధాన్యం తెలిసింది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో స్పెల్‌బీకి హాజరయ్యాను. ఇకపైనా ఇలాగే రాస్తాను.

– జె.విశ్వరూప, 9వ తరగతి, కేకేఆర్ గౌతమ్ స్కూల్

ఇంగ్లిష్‌పై పట్టుకు దోహదం



ఇంగ్లిష్ లాంగ్వేజ్‌పై పట్టు సాధించేందుకు స్పెల్‌బీ దోహదం చేస్తుంది. ప్రశ్నపత్రం ఇచ్చిన విధానం బాగుంది. పాఠశాలలో చదివే పాఠ్యాంశాలు, సిలబస్ నుంచే ఇవ్వడంతోపాటు కఠిన పదాలకు స్పెల్లింగులు రాయడం ఎంతో ఆసక్తిగా ఉంది. వకాబులరీలో అర్థాలు తెలుసుకునేందుకు అవకాశం కలిగింది. 'సాక్షి' మీడియా గ్రూప్‌నకు ధన్యవాదాలు

– ఎస్.సాయిచరణ్, 8వ తరగతి, కేకేఆర్ గౌతమ్ స్కూల్

తొలిసారి రాస్తున్నా



సాక్షి స్పెల్‌బీ రాయడం ఇదే తొలిసారి. ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో కఠిన పదాలకు స్పెల్లింగులు రాయడం బాగుంది. క్లాస్‌రూమ్‌లో టీచర్ చెప్పిన విషయాలతోపాటు ఎన్నో కొత్త వర్డ్స్ ఉన్నాయి. వాటికి అర్థాలను తెలుసుకుని, రాయడం చాలా బాగుంది. ఈ అవకాశాన్ని కల్పించిన సాక్షి మీడియాకు కృతజ్ఞతలు.

– గగనా, 4వ తరగతి, కెనడీ ఇంగ్లిష్ మీడియం స్కూల్

ఫార్మసీ ప్రవేశాలకు వేళాయె

కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఏపీఈఏపీసెట్-2023) ఫార్మసీ, బయోటెక్నాలజీ కోర్సుల కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం ప్రారంభం కానుంది. ఈమేరకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. ఎంపీసీ, బైపీసీ స్ట్రీమ్‌ల వారీగా ఒకేసారి కౌన్సెలింగ్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించింది. ఎంపీసీ స్ట్రీమ్‌లో బీ ఫార్మసీ, ఫార్మాడీ కోర్సులతోపాటు బైపీసీ స్ట్రీమ్‌లో బీఈ, బీటెక్‌లలో బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, బీ ఫార్మసీ, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశాలకు చర్యలు చేపట్టింది. ఏపీఈఏపీ సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు బుధవారం నుంచి ఈనెల 8 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌తోపాటు కౌన్సెలింగ్ ప్రక్రియకు హాజరు కావాల్సి ఉంది.

ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపు

విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.1,200, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.600 చొప్పున ప్రాసెసింగ్ ఫీజును ఎస్‌ఈటీఎస్.ఎస్‌సీహెచ్‌ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌కు లాగిన్ అయ్యి చెల్లించాలి. ఏపీ ఈఏపీ సెట్ డీటెయిల్డ్ నోటిఫికేషన్, యూజర్ మాన్యువల్, కళాశాలల జాబితా ఇదే సైట్‌లో పొందుపర్చారు. ఫీజు చెల్లించిన వెంటనే విద్యార్థుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు రిజిస్ట్రేషన్ ఐడీ, లాగిన్ ఐడీ ఎస్ఎంఎస్ ద్వారా వస్తాయి. ఈ సందేశం వస్తే విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తయినట్లే. అనంతరం కళాశాలల ఎంపికకు ఎంపీసీ స్ట్రీమ్ విద్యార్థులు ఈనెల 10,11,12 తేదీల్లో, బైపీసీ స్ట్రీమ్ విద్యార్థులు 11,12,13వ తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి.

తాగునీటి అవసరాలకు 22 టీఎంసీలు

- ఆ నీరు సాగుకు వాడరాదు
- రైతులకు అవగాహన కల్పించాలి
- జిల్లాలో 17 కరవు మండలాలు
- కలెక్టర్ లోతేటి శివశంకర్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిలో 22 టీఎంసీలను తాగునీటి అవసరాలకు కేటాయించామని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్పందన హాలులో ప్రాధాన్య రంగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఐదు టీఎంసీలు విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఆ నీటిని సాగుకు వినియోగించరాదని వివరించారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లించాలని సూచించారు. ఖరీఫ్, రబీ సీజన్లో పండిస్తున్న పంటల వివరాలు కలెక్టర్ సేకరించారు. జిల్లాలో పనిచేయని 27 ఎత్తిపోతల పథకాలను 20 శాతం రైతుల భాగస్వామ్యంతో మరమ్మతులు చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని చెప్పారు.

జిల్లాలో 17 కరవు మండలాలు

జిల్లాలో నాదెండ్ల, చిలకలూరిపేట, యడ్లపాడు, దాచేపల్లి, బెల్లంకొండ, క్రోసూరు, పెదకూరపాడు సత్తెనపల్లి ,రాజుపాలెం, వినుకొండ, ఈపూరు మండలాలు మినహా మిగతా 17 మండలాలను ప్రభుత్వం కరవు మండలాలుగా గుర్తించిందని కలెక్టర్ వివరించారు. ప్రతి వ్యవసాయాధికారి ఒక ఎకరాను దత్తత తీసుకొని నీటి ఎద్దడి నివారణ, పంటలపై అవగాహన కల్పించి ప్రయోగాత్మకంగా సాగు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. తాగునీటి అవసరాల కోసం అవసరమైన చోట ట్యాంకర్లతో నీటి సరఫరాకు ప్రతిపాదన సిద్ధం చేసి ముందస్తుగానే ప్రభుత్వానికి పంపించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి పంటల సంరక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి, ఉద్యానవన శాఖ అధికారి బీజే బెన్ని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజినీర్ జి.వరలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఎంఐపీ అధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి హత్య



మెహబూబ్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ నిచికేత్ షలేకే

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): ఇంటికొచ్చి స్నేహితుడిని నమ్మకంగా తీసుకెళ్లి హతమార్చిన ఘటన మంగళవారం గుంటూరు నగరంలో జరిగింది. పాత గుంటూరు పోలీసు స్టేషన్ సీఐ ఎం.వి. సుబ్బారావు కథనం ప్రకారం పొన్నూరు రోడ్డులోని గౌడ కాలనీలో నివాసం ఉండే సయ్యద్ మెహబూబ్ (23) ఏసీ మెకానిక్. ఇతనికి అదే ప్రాంతానికి చెందిన ఇర్ఫాన్‌తో స్నేహం ఉంది. వీరిద్దరి మధ్య కొంతకాలం క్రితం విభేదాలు పొడచూపాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం పొన్నూరు రోడ్డులోని పెట్రోలు బంకు పక్కన నిర్మాణంలో ఉన్న ఓ గృహంలో ఇర్ఫాన్, మరికొందరు మద్యం సేవించేందుకు సిద్ధమయ్యారు. ఈ సమయంలో మెహబూబ్ ఇంటికి వెళ్లిన ఇర్ఫాన్ అతడిని కూడా మద్యం సేవిస్తున్న ప్రాంతానికి తీసుకొచ్చాడు. అక్కడ జరిగిన ఘర్షణ నేపథ్యంలో మెహబూబ్‌పై ఇర్ఫాన్ కత్తితో దాడిచేశాడు. మెడ, పొట్ట భాగంలో పొడిచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న మెహబూబ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు ఘటనా స్థలానికి చేరుకుని అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే అక్కడకు వచ్చిన అంబులెన్సు సిబ్బంది అప్పటికే అతను మృతిచెందినట్టు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న ఈస్ట్ ఏఎస్పీ నిచికేత్ షలేకే, పాత గుంటూరు పీఎస్ సీఐ ఎం.వి. సుబ్బారావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు, స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఏఎస్పీ నిచికేత్ షలేకే, సీఐ సుబ్బారావు తెలిపారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. మెహబూబ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

క్లుప్తంగా

తహసీల్దార్ కార్యాలయంలో జేసీ ఆకస్మిక తనిఖీ



నరసరావుపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మూడోవిడత రీసర్వే పనులను పరిశీలించారు. అసైన్డ్, ఇనాం భూములు, మ్యుటేషన్ కన్వర్షన్, సబ్ డివిజన్స్, ఎఫ్-లైన్ పిటిషన్లు, వ్యవసాయ భూములు మార్పులు వంటి విషయాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. తహసీల్దార్ ఆర్‌వీ రమణా నాయక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

7 వరకు దరఖాస్తులు స్వీకరణ

యడ్లపాడు: జాతీయస్థాయిలో జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 9, 11 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ ఎన్.నరసింహరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 8, 10వ తరగతులు చదివే విద్యార్థులు మాత్రమే ఇందుకు అర్హులన్నారు. అయితే 8వ తరగతి వారు 2009 మే 1 నుంచి 2011 జూలై 31 మధ్య జన్మించి ఉండాలని, పదోతరగతి విద్యార్థులు 2007 జూన్1 నుంచి 2009 జూలై 31 మధ్య జన్మించినవారై ఉండాలన్నారు. అక్టోబర్ 31 నాటికే దరఖాస్తుల గడువు ముగిసిందని, ప్రభుత్వం దానిని నవంబరు 7వ తేదీవరకు పెంపుదల చేసిందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను పంపించాలని, 2024 ఫిబ్రవరి 10వ తేదీన వీరికి పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెండో వివాహమే హత్యకు ఉసిగొల్పింది?

పట్నంబజారు: నగరంలోని గుంటూరువారితోటలో సోమవారం జరిగిన ఫిజియోథెరపిస్టు సత్తెనపల్లి సీతారామాంజనేయులు (36) హత్యకు సంబంధించి కేసులో పోలీసులు పురోగతి సాధించినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు పల్నాడు జిల్లా బెల్లంకొండకు చెందిన సీతారామాంజనేయులు తన సోదరి కుమార్తెతో గతంలో వివాహం చేసుకుని బెల్లంకొండలోనే ఉంటాడు. ఈక్రమంలో సీతారామాంజనేయులు అదే ఆసుపత్రిలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న స్వాతిరెడ్డిని రెండో వివాహం చేసుకుని ఈక్రమంలో గతకొంతకాలంగా గుంటూరువారితోటలో కాపురం ఉంటున్నాడు. ఇటీవల కాలంలో స్వాతిరెడ్డి ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లింది. అయితే స్వాతిరెడ్డిని రెండో వివాహం చేసుకున్న నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులు సీతారామాంజనేయులను హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఈమేరకు అనుమానితుడిగా ఉన్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. రెండో వివాహం చేసుకున్నాడన్న కోపంతోనే స్వాతిరెడ్డి కుటుంబ సభ్యులు ఈ దారుణానికి పాల్పడి ఉంటారనే క్రమంలో పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

సమాజం సంఘటితంగా ఉంటేనే దేశం పటిష్టం

- సర్దార్ వల్లభాయి పటేల్‌కు పల్నాడు పోలీసుల ఘననివాళి
- కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- పల్నాడురోడ్డులో ఐక్యత దినోత్సవ ర్యాలీ, ప్రతిజ్ఞ



పల్నాడు బస్టాండ్ సెంటర్‌లో ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు

నరసరావుపేట: సమాజం సంఘటితంగా ఉంటేనే దేశం పటిష్టంగా ఉంటుందని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భారతదేశ మొదటి ఉప ప్రధాని, మొదటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో రాష్ట్రీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్)ను ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ మన జాతి నిర్మాణానికి పునాదులు వేసిన మహోన్నత వ్యక్తులలో వల్లభాయ్ పటేల్ ఒకరన్నారు. మనదేశం ఇంత ఉన్నతంగా, ఐక్యంగా ఉందంటే అది కేవలం పటేల్ కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, నేర పూరిత చర్యలను అరికట్టేందుకు పోలీసులు పతాక దారులుగా ముందుండి సత్యం, సమానత్వం, న్యాయం అనే ఆయుధాలను ధరించి నిజాయితీగా సమాజంలో న్యాయం కోసం నిలబడటమే ఐక్యతకు సరైన నిర్వచనమన్నారు. దేశ ఐక్యతను సాధించేందుకు పటేల్ చేసిన త్యాగాలు, పడిన కష్టాలను మరొక్కసారి స్మరించుకుంటూ ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించుకుంటున్నామన్నారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ఘనంగా ఐక్యత కోసం పరుగు..

ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఐక్యత కోసం పరుగు (రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమాన్ని పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లో అదనపు ఎస్పీ(ఏఆర్) డి.రామచంద్రరాజు ఇతర పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ బ్యాండ్ వారి శృంగ ధ్వనులతో మల్లమ్మ సెంటర్ నుంచి పల్నాడు బస్టాండ్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో పటేల్ చిత్రపటానికి అదనపు ఎస్పీగారు, డీఎస్పీలు, ఇతర పోలీస్ అధికారులు పూలమాల వేసి, గౌరవ వందనం చేసి, నివాళులు అర్పించారు. ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ అధికారులు, పోలీసులు, విద్యార్థుల చేత దేశ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. డీఎస్పీ మహేష్ గారు, సీఐలు, ఆర్‌ఐలు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

నిర్దిష్ట కాలంలోపు రీసర్వే పనులు పూర్తి

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

నరసరావుపేట: జిల్లాలో రీసర్వే కార్యక్రమాన్ని నిర్దిష్ట కాలంలోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. సర్వేపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్పందన హాల్లో మంగళవారం అధికారులకు సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా భూముల కొలతల గుర్తింపు, హద్దురాళ్లు వేయటం, భూ యాజమాన్య పద్ధతులు గుర్తింపు, సర్వే నంబర్లు, ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్లు, భూముల గుర్తింపు తదితరమైనవి ప్రధానంగా ఉండాలన్నారు. ఈ ప్రక్రియను సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుసరించాల్సిన విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, రెవెన్యూ సర్వేయర్లుకు పలు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, జిల్లా డీఆర్‌ఓ వినాయకం, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ పాల్గొన్నారు.

పదోతేదీ నాటికి సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలి..

నరసరావుపేట: రాష్ట్ర, జిల్లా, మండల హద్దులు చూపే సైన్ బోర్డులను ఈనెల పదో తేదీ నాటికి ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలస్థాయిలో మండల అధికారులతో ఏర్పాటు చేసిన టీం, జిల్లా స్థాయిలో రెవెన్యూ డివిజినల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీంలు, అలాగే రాష్ట్ర హద్దుల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీంలు ప్రత్యేక శ్రద్ధ చూపించి బోర్డులు ఏర్పాటుచేసేలా చూడాలన్నారు. మండల స్థాయిలో ఏర్పాటు చేయవలసిన బోర్డులను త్వరితగతిన గుర్తించాలన్నారు. ఈనెల 26న కానిస్టిట్యూషనల్ ఎన్‌రోల్‌మెండ్ డే సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీ యాంబుల్, ఫండ మెంటల్ రైట్స్ సూచించేలా ఫ్లెక్సీలను నిర్దిష్ట సైజులో ఏర్పాటు చేసేలా చూడాలని ట్రైనీ కలెక్టర్ కుమారి కల్పశ్రీని ఆదేశించారు. డీఆర్‌ఓ కె.వినాయకం, ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజానాయక్, ఆర్డీఓలు ఎం.శేషిరెడ్డి, రాజకుమారి, రమాకాంత్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో కలెక్టర్ శివశంకర్, జేసీ శ్యామ్‌ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

కొమ్మమూరు చానల్‌లో మృతదేహం వెలికితీత

చేబ్రోలు: కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురై పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన దంపతుల్లో మంగళవారం భర్త మృతి చెందగా, భార్య పరిస్థితి విషమంగా ఉంది. గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంతానికి చెందిన అత్తలూరి సాంబశివరావు, సుజాత దంపతులు కుటుంబ సమస్యల కారణంగా సోమవారం గుంటూరు నుంచి చేబ్రోలు సమీపంలోని కొమ్మమూరు ఛానల్ వద్ద పురుగుమందు సేవించారు. అనంతరం కుమారులకు సమాచారం ఇచ్చారు. అపస్మారక స్థితిలో ఉన్న మహిళను గమనించిన స్థానికులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న సుజాతను గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉంది. భర్త సాంబశివరావు కోసం కొమ్మమూరు చానల్ పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. అతని ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పోలీసులు రెవెన్యూ అధికారులకు ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అవసరాన్ని తెలియజేశారు. తహసీల్దారు కేవీ గోపాలకృష్ణ సూచనల మేరకు జేసీ జి.రాజకుమారి ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిని వెంటనే కొమ్మమూరు ఛానల్ వద్ద గాలింపునకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం ఉదయం గన్నవరం నుంచి వచ్చిన 21 మంది ఎన్‌డీఆర్‌ఎఫ్ ప్రత్యేక బృందం వచ్చారు. తహసీల్దారు కేవీ గోపాలకృష్ణ పర్యవేక్షణలో కొమ్మమూరు చానల్‌లో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపు చేపట్టారు. గంటలోపు వ్యవధిలోనే ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సాంబశివరావు మృతదేహాన్ని గుర్తించి బోటులో బయటకు తీసుకువచ్చారు.



రైతులకు 0.33పైసల వడ్డీకే రుణాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రామ్‌కుమార్

వెల్దుర్తి: రైతులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలను, పథకాలను, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, అందులో భాగంగా రైతులు 33 పైసల వడ్డీ రుణాలను ఉపయోగించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రామ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పలపాడులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచర్ల మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామ్‌కుమార్ మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు ఎటువంటి హామీ లేకుండా 33శాతం వడ్డీతో రుణాలు అందిస్తున్నామన్నారు. తీసుకున్న రుణాలు ఒక సంవత్సరంలోపు సక్రమంగా చెల్లిస్తే తిరిగి రెండవ సంవత్సరం అదేవడ్డీతో రుణాలను పెంచి ఇస్తామన్నారు. ట్రాక్టర్లు, వరికోత మిషన్లు 50పైసల వడ్డీతో రైతులకు ఎలాంటి హామీలేకుండా ఇస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు రూ. 20లక్షల వరకు రుణాలిస్తున్నామన్నారు. గొర్రెలు, గేదెలు, గేదెలకు కావాల్సిన దాణాకు రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. కోల్డ్‌స్టోరేజీ నిర్మాణానికి రుణాలు మంజూరు చేస్తామన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. రైతులకు వ్యవసాయ పరికరాలు, కొనుగోలుకు సబ్సిడీపై రుణాలు ఇస్తున్నామన్నారు. నవోదయ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రుణాలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖాతాదారులకు బ్యాంకు సంబంధించిన సమస్యలుంటే నేరుగా తనను కలవవచ్చునన్నారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న రుణాలపై రాంబాబు కళాజాత బృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నర్సరావుపేట రీజినల్ పరిధిలో డ్వాక్రా మహిళలకు మంజూరైన రూ.20కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేస్తున్న ఆర్ఎం రామ్‌కుమార్, చీఫ్ మేనేజర్ కృష్ణారెడ్డి

కూలీల ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు

మేదరమెట్ల: కూలీలతో వెళుతున్న ఆటో బోల్తాపడి ఆరుగురికి గాయాలు అయ్యాయి. ఈఘటన కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామం సోమవరప్పాడు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. పొలం పనికోసం మేదరమెట్ల నుంచి ప్రాసంగులపాడు ఆటోలో కూలీలు వెళ్తున్నారు. ఆటో మేదరమెట్ల నుంచి సోమవరప్పాడు వద్దకు రాగానే అదుపు తప్పిన ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

వందేళ్లు పైబడిన ఓటర్ల వివరాలు సేకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

గుంటూరు వెస్ట్: బుధవారం నాటికి జిల్లాలో వందేళ్లు పైబడిన ఓటర్ల వివరాలతోపాటు, ఒకే ఇంటి నెంబర్‌పై పది కంటే ఎక్కువ ఓటర్లున్న వారి వివరాలు సేకరించాలని జాయింట్ కలెక్టర్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో జేసీ మాట్లాడుతూ సున్నా డోర్ నెంబర్లు (జంక్ క్యారెక్టర్స్) ఉండి ఇంట్లో ఎంత మంది నివాసముంటున్నారనే వివరాలు కూడా పూర్తి స్థాయిలో సేకరించాలన్నారు. వీటన్నంటినీ సేకరించిన తర్వాత క్రమపద్ధతిలో సవరణ చేయాలని తెలిపారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీఆర్వో చంద్రశేఖర రావు, గుంటూరు ఆర్డీఓ పి.శ్రీకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలు ప్రారంభం

నరసరావుపేట: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని ఏఎన్‌యూ డైరక్టర్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు డాక్టర్ జాన్సన్ వెల్లడించారు. మంగళవారం యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీ పరిధిలోని 23 జట్లు పోటీలకు హాజరయ్యాయి. క్రీడలను డాక్టర్ జాన్సన్‌తో పాటు కళాశాల డైరక్టర్ కె.నాసరయ్య, ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల ప్రతి ఏడాది క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ క్రీడలను నిర్వహిస్తుందన్నారు.

మొదటిరోజు విజేతల వివరాలు..

నరసరావుపేట పీఎన్‌సీ అండ్ కేఆర్ కళాశాలపై గుంటూరు జేకేసీ కళాశాల విజయం సాధించింది. గుంటూరు ఆర్‌వీఆర్ జేసీ కళాశాలపై నాగార్జునసాగర్ ఏపీఆర్ డీసీ విజయం సాధించగా, నరసరావుపేట ఎస్‌కేఆర్‌బీఆర్ కళాశాలపై బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల విజయం సాధించింది. అలాగే రేపల్లే ఏబీఆర్‌డీసీపై చేబ్రోలు ప్రభుత్వ డీసీ కళాశాల, సత్తెనపల్లి ఏజీకేఎంపై పెదనందిపాడు పీఏఎస్ కళాశాల, ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై విక్టరీ డిగ్రీ కళాశాలలు విజయం సాధించాయి.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ జాన్సన్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

స్కేటింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

అద్దంకి రూరల్: జిల్లా స్కూల్ క్యాంపస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలకు మంగళవారం స్థానిక మార్కెటింగ్ యార్డులో ఎంపిక నిర్వహించారు. ఈ పోటీలకు 75 మంది క్రీడాకారులు హాజరు కాగా వారిలో మొదటి, రెండుస్థానాల్లో నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎస్‌జీఎఫ్ బాపట్ల సెక్రటరీ విష్ణుప్రసాద్ తెలిపారు.

బస్సుయాత్ర రూట్‌మ్యాప్ పరిశీలన

- ప్రతిష్టాత్మకంగా సామాజిక సాధికార యాత్ర
- అన్ని వర్గాల నుంచి విశేష స్పందన
- శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఈనెల 4న గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జరుగనున్న నేపథ్యంలో మంగళవారం యాత్ర రూట్‌మ్యాప్‌ను ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నేతలు పరిశీలించారు. శాసనమండలి ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా, నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్‌నాయుడు, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా యాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. పొన్నూరు రోడ్డులోని సంగడిగుంటలో ఉన్న మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో యాత్రకు సంబంధించిన పూర్తిస్థాయి ఏర్పాట్లు, రూట్‌మ్యాప్‌కు సంబంధించి నేతలు చర్చించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సు యాత్ర ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతోందని, అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో అట్టడుగు వర్గాల నుంచి, అగ్రవర్ణాల పేదల వరకు ప్రతి ఒక్కరికి మేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చేసిన పాలన ఎలా ఉందో ప్రజలనే నేరుగా అడిగి తెలుసుకునే విధంగా యాత్ర చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసి ప్రతి ఒక్కరికీ తానున్నాననే భరోసా కల్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్ పరిపాలన చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు మాట్లాడుతూ ప్రతి సంక్షేమాన్ని నేరుగా ప్రజలకు అందజేసిన ఘటన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ ఈనెల 4న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



బహిరంగ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ అప్పిరెడ్డి, మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యే ముస్తఫా

కేఎల్‌యూలో ఎన్‌ఎస్‌ఎస్ ఎంపికలు

తాడేపల్లి రూరల్: రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కె.ఎల్. విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల జోనల్ స్థాయి ఎంపికలు బుధవారం నుంచి 10 వరకు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి. అశోక్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో వచ్చే ఏడాది జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్ నిర్వహించడానికి వెస్ట్‌జోన్ నుంచి 40 మంది వలంటీర్లను పంపనున్నామన్నారు. కేంద్ర యువ, క్రీడల శాఖల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జోనల్‌స్థాయి ప్రీ పరేడ్ ఎంపికలకు మొత్తం ఆరు రాష్ట్రాల నుంచి 200 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొంటారన్నారు.